కథ

# ఈ సుఖం మన సొంతం

• పెదపాటి శ్రీనివాస్ •

## డియర్ శేఖర్!

**ఏం వ్రాయను? పెళ్ళయి ఐదు నెలలు కావొస్తున్నా, నన్ను నీతో రెండు రాత్రులు మాత్రమే ఏకం చేసి, ఉద్యోగం పేరుతో నా నుండి దూరం చేసి, నీకోసం అభిసారికలా ఎదురు చూసే స్థితి కల్పించిన ఆ భగవంతుణ్ణి నిందిస్తూ వ్రాయనా?**

గడిచినవి కొద్ది రోజులే అయినా, మధుర స్మృతుల్లా గుండెల్లో పదిలపరచుకోవాల్సిన ఆణిముత్యాల్లాంటి అనుభూతుల్ని కాగితంపై లిఖించనా?

నీవు వచ్చాకా, చేతికందిన స్వర్గాన్ని శాశ్వతం చేసుకోటాన్కి, సాగిపోతున్న కాలాన్ని స్థంభింపజేసి, అమరసుఖాల్లో తేలియాడే మన కోర్కెల అంచుల దాగిన సుఖాన్ని ఆగిపోయిన కాలం మాటున "మా సుఖం! శాశ్వతం!" అని చెప్పటాకి నేను చేసే ప్రయత్నాల గురించి వ్రాయనా?

భవిష్యత్‌ను అందంగా, మధురంగా ఊహిస్తూ, కలల్లో తేలియాడే ఆశలు మనకొద్దు!

గువ్వ పిట్టలా నీ కౌగిట్లో ఇమిడిపోయాక, కాలం స్థంభిస్తేనేమి? చక్రంలా తిరిగితే నేమి? బాహ్య ప్రపంచంతో సంబంధంలేని మన సుఖం మనకే పరిమితం, శాశ్వతం కావాలి.

అందుకే మనం కలిశాకా కాలమెలా ఉండాలన్న విషయాన్ని వదిలేస్తా!

నా ఉత్తరంలోని అక్షరాలు నీవు చదివిన మరుక్షణం ఎన్ని పనులైన్నా పూర్తి చేసుకుని క్షణంలో నువ్వు నా ప్రక్క నుండేలా వ్రాస్తాను. ఇది చదివాకా నా ఎడబాటు నీకు శాపమన్పించక చస్తుందా?

అందుకే చెరిగిపోని మనసులోని మధుర భావాల్ని కాగితంపై పెడ్తున్నాను చదువుకో!

"నిజం! చెరిగిపోని మనసులోని మధుర భావాలని అన్నందుకు నవ్వుకుంటున్నావా? ఎవరి తొలిరేయి వారికలానే అన్పిస్తుంది అంటావా?"

ఏం కాదు! సృష్టిలోని సుఖాన్నంతా గుప్పెట్లో చేర్చుకొని నా గుండెల్లోకి జారవిడిచావు నీవు. ఇంతటి సుఖం ఎవరికీ అందదు. ఈ మధురభావనలు మరెవ్వరికీ అనుభవాలు కాదు. ఎవరి సొంతం కాదు.

మల్లెల గుభాళింపు మత్తుగా పరచుకొని ఉంటే, అగరువత్తుల నుండి పొగరూపంలో వస్తున్న సుగంధ పరిమళాలు తెల్లబోయి మాకేది చోటు? అని అమాయకంగా మల్లెల్ని అడుగుతుంటే వాటి అవస్థ చూసి చిన్నగా, ముసిముసిగా నవ్వుతున్నావు నీవు.

పాలగ్లాసుతో తలుపు దగ్గర నిలబడ్డ నేను అప్పటికే పోటీ పడ్తూ గదంతా అలుముకున్న మల్లెల గుభాళింపునీ, అగరువత్తుల పరిమళాల్ని "మిత్రులారా! నాకు కాస్త చోటీయరూ? నా సఖునిచెంత చేరాలి" అని దీనంగా వాటిని ప్రార్థిస్తుంటే చిర్నవ్వుతో నావైపు చూసిన నీ చూపులు ఎన్ని జన్మలకైనా నాలో నిక్షిప్తమై ఉంటాయి సుమా!

అదో మధుర భావన... తీపి గురుతు.

●●●

**సృష్టిలోని సుఖాన్నంతా గుప్పిట్లో చేర్చుకొని నా గుండెల్లోకి జారవిడచావు నీవు.**

●●●

ఎంతమంది పొందగలరు చెప్పు డియర్ ఈ సుఖాన్ని, ఈ పులకింతని. ఇక సాధ్యంగాక శిలలా బిగుసుకుపోయిన నా వద్దకు నీవు వచ్చి నా చేయి పట్టుకొని ఇంకో చేత్తో మల్లెల అల్లర్నీ, సుగంధ పరిమళాల చిలిపితనాన్నీ చెదరగొడ్తూ పూల పాన్పు దగ్గరకు తీసుకెళ్తుంటే, నా మనసులో పొందిన ఆనందపు విలువ ఎలా చెప్పగలను?

బిత్తరపోతూ నీ వెంటే వస్తున్న నన్ను చూసి పూలపాన్పు పైని తెల్లని దుప్పటి కిసుక్కున నవ్వింది! దానికెంత పొగరు? దానితోపాటు దానికి వంత పాడుతూ వళ్ళికిలించి నవ్వుతున్న ఆ దుప్పటిపైని జాజుల్నీ, గులాబి రేకుల్నీ చూచి సిగ్గుతో చచ్చిపోయానంటే నమ్ము!

దైన్యంగా చూస్తున్న నా చేతిలోని పాలగ్లాసుని తీసుకుని నిర్దాక్షిణ్యంగా టేబుల్‌పై ఉంచేస్తే, బిత్తరపోయి చూస్తున్న పాలగ్లాసునీ, అంతకంటే ఆశ్చర్యంగా చూస్తున్న టేబుల్‌పై ప్లేట్లలో వరుసగా అమర్చబడి నోరూరిస్తున్న తీపి వస్తువుల్నీ చూడాలంటే ఎంత సిగ్గనిపించిందంటావ్?

**●●●**

**'పైట లేనట్లుందే' అని గమనించే లోపునే నా చీర నా నుండి వేరు చేసాడు**

**●●●**

నిజంగా తలెత్తుకోలేకపోయాను.

అయితే నా స్థితిని అర్థం చేసుకున్న వాడిలా నన్ను మంచంపై కూర్చోబెట్టి తిరిగి పాలగ్లాను అందుకుని, నీ పెదాల మధ్య నుంచుకొని సరదాగా ఓసారి సిప్ చేసి తిరిగి నా పెదాలకందిస్తుంటే, ఆనందంతో చిందులేస్తున్న గ్లాసులోని "పాలు" పొందిన ఆనందాన్ని నా సొంతం చేసుకోవాలన్పించటం నిజంగా నా తప్పు కాదు! కదూ!

ఖాళీ అయిన పాలగ్లాను ప్రక్కన పెట్టి



## కథ



# 'ప్రేమ్‌గ్రంథ్' పూర్తికాదు

'రాజీవ్‌కపూర్ దర్శకత్వంలో 'ప్రేమ్‌గ్రంథ్' చిత్రాన్ని ఒకానొకప్పుడు రాజీవ్‌కపూర్, పద్మినీకొల్హాపురిలు హీరోహీరోయిన్లుగా ప్రారంభించారు. కానీ ఆమె నిర్మాత 'టూటూ శర్మ'ని పెళ్ళిచేసుకొని వెళ్ళిపోయింది. ఆ తరువాత 'సంజయ్ దత్, మాధురీదీక్షిత్'లతో ప్రారంభించాలనుకున్నాడు. కానీ సంజయ్‌దత్ 'టాడా' క్రింద అరెస్టయ్యాడు. ఇలా అతను షూటింగ్ మొదలుపెట్టిన ప్రతిసారీ ఏదొక అడ్డంకు వస్తోంది. ఇదొక గ్రంధంగా మారేలా ఉంది.

స్తుంటే, చిక్కటి ఆనందాన్ని చవిచూసి బరువెక్కిన హృదయంతో తిరిగి వెళుతున్నట్లుగా, దూరమవుతున్న ఆ గ్లాసు దీనంగా నావైపు చూస్తుంటే దానికేం సమాధానం చెప్పగలను?

నీవు మాత్రం నా అవస్థను గమనించక పూలపాన్పుపై నన్ను నిలువునా పరుండబెట్టి నా ప్రక్కన కూర్చుని నాపైకి వంగుతుంటే నీ టార్గెట్‌ని కనిపెట్టిన నా ఎర్రటి పెదవులు భయంతో మరింత ఎరుపెక్కి, గజగజా వణికిపోతుంటే, వాటి ప్రకంపనాల్ని గమనించే స్థితిని నీలోని ఆత్రం దాచేసిందేమో! నాకయితే మెదడు మొద్దుబారిపోయింది.

నీ పెదవులు నా పెదవుల్ని చేరుకునే లోపు ప్రక్కనున్న నీ చేతులు నా తలక్రిందకు చేరటాన్ని గూడ గమనించలేనంతగా నన్నుమాట.

నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వేడిగానా మొహానికి తగిలేంతగా నీవు నా దగ్గరకొచ్చి నా తలక్రిందనున్న నీ చేతులలో నా తలపైకెత్తేంత వరకూ గమనించలేక పోయాను నీ చేతులా పొజిషన్‌కొచ్చాయని.

నీ చేతులతో దిండు పైనున్న నా తలను కొద్దిగా పైకి లేపుతుంటే బిత్తరపోయి మరింత కంగారుకు గురౌతున్న నాకు పైనుండి నువ్వు చేస్తున్న పని మరింత ఆందోళనకు గురి చేసింది. ఏం జరిగిందో తెలుసుకునేలోపునే నీ రెండు పెదవులు నా క్రింది పెదవిని అందుకోవడం, వదిసెకన్లపాటు మెత్తగా అదిమిపట్టి ఉంచడం, తర్వాత నెమ్మదిగా వదలి అటూ ఇటూ రాయటం, తిరిగి మరలా మెత్తగా పట్టుకోవడం అలా... అలా... సిస్టమాటిక్‌గా జరిగిపోయాయి.

ఖాళీగా, ఒంటరిగా, బయటనే మిగిలిపోయిన నా పై పెదవి టైప్ మిషన్‌లా టకటకా హైస్పీడ్‌లో కొట్టుకుంటుంటే, దాని అవస్థను గమనించావో? ఏమో? నీపై పెదవిని నా పై పెదవికి జతచేసి దాని భయాన్ని దూరంచేసి, కాసేపుండమని నా క్రింది పెదవికి నచ్చచెప్పి నా పై పెదవిపై దాడి చేసి దానిని కూడా తృప్తి పరచావ్!

ఆ సుఖంతో నేను ఉక్కిరి బిక్కిరి అవుతుంటే నీవు నీ క్రింది పెదవిని నా క్రింది పెదవికి ఆనించావో లేదో, కోడి గిత్తలా దూకుడుగా దూసుకొచ్చిన నీ నాలుక హండ్రెడ్ కిలో మీటర్స్ స్పీడ్‌లో నా రెండు పెదాల్ని నాలుగైదుసార్లు అల్లరి చిల్లరిగా పలుకరించి తిరిగి వెళ్ళిపోతుంటే, కబాడీ ఆటలో "తరుముకూత"లా నా నాలుక కూడా ముందుకు దూసుకెళ్ళి నీ పెదాల్ని దాటి నీ నాలుకతో పోట్లాడి పదిసెకన్ల తర్వాత గర్వంగా తిరిగి వచ్చిందే! ఇది నిజంగా నా ప్రమేయం లేకుండా జరిగిందే. నామీదొట్టు! నమ్మ శక్యంగా లేదూ.

అంత మాత్రానికే నువ్వు రెచ్చిపోయి నీ నాలుకని నా పెదవుల్ని దాటించి లోనికి పంపించి నా నాలుక మీదికి ఉసిగొల్పు తావా? 'ఓడిపోయాను మహాప్రభో!' అని నా నాలుక ఓటమి ఒప్పుకునే వరకు పోట్లాడి పొగరుగా వెనక్కి పోతున్న దాన్ని చూస్తుంటే ఉక్రోషం ముంచుకొచ్చింది తెల్సా!

●●●

**నాకా క్షణంలో నిన్ను పొడిచి పారెయ్యాలన్నంత కోపం వచ్చింది.**

●●●

"నువ్వేలా అనుకుంటే నాకే!" అన్నట్లుగా గుండెలపైనున్న నా పైటను తప్పించిన సంగతి నేను గమనించలేకపోయాను.

పైట లేనట్లుందే అని గమనించేలోపునే నా చీర నా నుండి వేరు చేసిన నీ గొప్పతనం! ఎంతటి అల్లరివాడివి? పెదాలతో నన్ను మురిపిస్తూనే చేతులతో చెయ్యవలసినదంతా చేసేశావా?

అదిరిపాటుతో చేతులతో గుండెలపై కప్పుకున్న నన్ను చూసి విరగబడి నవ్వుతున్న నీ మొహంలోని భావాల్ని గదిలోని డిమ్‌లైట్ కాంతి స్పష్టంగా కన్పించనీయకపోయినా నేనూహించగలను. అది నా మనసులో భద్రంగానే ఉంది.

"కోకలెత్తుకెళ్ళాడె కొంటె కృష్ణుడు" అని పాడుకున్న గోపెమ్మలు గుర్తుకొచ్చారు నాకా క్షణంలో. ఎదురుగానున్న చీరలు తీసుకుని చెట్టుపైకెక్కినా వాళ్ళెందుకు గమనించలేక పోయారో అప్పుడర్థమయింది నాకు.

నీవతనికేంతీసిపోవులే!

అందుకే గుండెలపై మిగిలిన ఆ రిమైనింగ్ వేర్స్‌ని తియ్యటాన్కి నీ చేత ఎంత బ్రతిమాలించుకున్నాను? చిన్న పిల్లాడ్లా బ్రతిమాలుతూ, అలక నటిస్తుంటే నా మనసులో పొంగే ఆనందంతో బహుశా నా గుండె ఆగిపోయేదేమో! కానీ అవి తీసేసాకా నీ కళ్ళలో కనబడ్డ కొంటెతనం చూసి ఉడుక్కు చచ్చాననుకో!

అయితే "ఫర్ యువర్స్" అన్నట్లుగా ఎదురు చూస్తున్న నా పైభాగాన్ని వదలి నా పాదాల దగ్గరకెళ్ళి నా పాదాలపై నీ పెదాలతో ఓ తీపి ముద్దు (అది తీపి ముద్దేనా?) ఘాటుగా ఇచ్చి, తిరిగి పైకొచ్చి నా నుదుటిపై ముద్దాడి, తర్వాత అరమోడ్పులైన నా కనులపై మెత్తగా నీ పెదాలతో స్పృశించావ్!

**●●● అసంకల్పితంగా వచ్చేసిన మాటలకి టక్కున నాలుక కొరుక్కున్నాడు శేఖర్. ●●●**

"వన్స్ ఎగైన్" అంటున్న నా పెదాలతో నీ పెదాల్ని జతచేసి గాలి కూడా జొరబడ నివ్వనంత దగ్గర చేసి నెమ్మది నెమ్మదిగా మొదలెట్టి ఓ జీవిత కాలానికి సరిపడేంత గాఢమైన ముద్దిచ్చావ్! వాటి తిక్క కుదిర్చావ్!

ఇది ఎన్నాళ్ళైనా మరచిపోగలనా చెప్పు?

నెమ్మదిగా క్రిందకెళ్ళి నా కంఠంపై చిన్నగా ముద్దాడావ్. తర్వాత నీ పెదాల ముద్ర లెక్కడ వడ్తాయో ఊహించిన నేను సిగ్గు మొగ్గలౌతూ ఊహల్లో తేలిపోతుంటే నా ఎదకోరికతో ఉప్పొంగి పోసాగింది. నాకను రెప్పలు బరువుగా క్రిందకు వాలాయి.

నాలో రెస్పాన్స్ చూడటానికన్నట్లుగా కొద్ది గ్యాప్ ఇచ్చావ్! నాకాక్షణంలో నిన్ను పొడిచి పారెయ్యాలన్నంత కోపం వచ్చింది.

"ఏమయ్యాడీ మనిషి?" అనుకుంటూ కళ్ళు తెరిచిన నాకు టకటకా నా గుండెలపై రెండు ముద్దులు పెట్టేసి క్రిందకెళ్ళిపోతున్న నువ్వు కన్పించావ్! నీ చెలిపితనానికి ఏం చెయ్యాలి నేను.

నాభిపై పెట్టే ముద్దు కూడా ఓ దివ్యానుభూతిని కల్గిస్తుందని ఏ రచయితా వ్రాసిన గుర్తు లేదు నాకు. కానీ, ఆ సుఖాన్ని స్వయంగా పొందాకా ఎలా కాదనగలను?

అక్కడితో పైకి వచ్చిన నీవు సూటిగా నా కళ్ళలోకి చూస్తుంటే సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కాయి నాకు. అప్రయత్నంగా మూత వడ్డాయి నా కన్నులు.

అయినా నా శరీరానికి తెలుస్తుంది నీ చేతి చూపుడువేలి కొనలు. నా గుండెలపై నున్న వింధ్య, హిమాలయాల శిఖరాగ్రాలతో ఆడుకుంటున్నాయని. స్వర్గంలో విహరిస్తున్నట్లయింది నాకు. అంతటి సుఖంలో గూడ గమనించగలిగాను నేను "నాభిపై నీవు ముద్రిస్తున్నపుడ నాకు తెలియకుండానే ఆ క్రింద బ్యాలెన్స్‌గా మిగిలిన "ఆ ఒక్క ఉడుపు"ను నా శరీరం నుండి వేరు చేశావని. "అమ్మదొంగా!" అనుకున్నాను.

ఇంకేం చెయ్యగలను?

అప్పటికే స్వర్గపుటంచులకు తీసుకెళ్ళావ్! ఇక స్వర్గసుఖం చూడకుండా ఎలా ఉండ గలను?

అందుకే నువ్వు ఊరించి, ఊరించి అందించినా, నీ చేతిలో మైనపు ముద్దలా తిరుగుతూ నీతోపాటు ఆ స్వర్గ సుఖాన్నందుకున్నాను.

అందుకే చెప్తున్నాను ఈ సుఖం, ఈ భావనలూ ఎవరికీ సొంతం కావని. ఆ ఒక్క రాత్రి నీ వందించినది వెయ్యి జన్మలకైనా సరిపోయే స్వర్గసుఖం.

అందుకే నేను నిన్ను రమ్మని బలవంతం చెయ్యను.

ఇప్పటికీ నీవు అక్కడ ఉండగలిగితే ఉండు.

నీ...

భారతి.

★★★

"ఈ లెటరు?" చదవటం పూర్తి చేసి అడిగాను నేను.

"నా భార్య నాకు వ్రాసిన లెటరు" చెప్పాడతను.

చాచి కొట్టినట్టు ఉలిక్కి పడ్డాను. సర్దుకోవటాన్కి కొంచెం ఎక్కువ టైమే పట్టింది నాకు. "నన్ను త్వరగా పంపించండి" అని చెప్పలేక భార్య వ్రాసిన లెటరు చూపించాడా నాకు?" ఆలోచనల్లోంచి బయట పడ్తుండగానే నా చేతిలోని లెటరు తీసుకుని మౌనంగా బయటకు నడిచాడు శేఖర్.

నా మనసంతా అనీజీనెస్ ఆవరించింది.

"కొత్తగా పెళ్ళయిన వాడు అని కూడా చూడకుండా పెద్ద సిన్సియార్టీ పేరుతో నాలుగు నెలలుగా ఇక్కడే ఉంచేశాను. అతనివైపు నుండి ఆలోచించలేకపోయాను."

"చివరికి ఏం చెయ్యాలో తెలియక భార్య వ్రాసిన లెటర్ ఇచ్చాడు."

నా మీద నాకే అసహ్యం వేసింది. అతని భార్య వ్రాసిన (అతను మాత్రమె చదవవలసిన) లెటరు నేను చదివే పరిస్థితి తెచ్చుకున్నందుకు.

చివరిగా ఓ నిర్ణయానికొచ్చాను.

"ఎలాంటి పని వత్తిడినైనాసరే ప్రక్కకు నెట్టి శేఖర్‌ని ఇంటికి పంపించి అతని భార్యను కూడా రప్పించి ఇక్కడ ఒక ఇల్లు చూసి వాళ్ళతో కొత్త కాపురం పెట్టించాలని."

మరోసారి ఆలోచించాను.

అదే సబబైందనిపించింది. హాయిగా ఊపిరి పీల్చుకున్నాను.

ఇప్పుడు నా మనసు ప్రశాంతంగా ఉంది.

★★★

మెడికల్‌కి సంబంధించిన అప్లికేషన్స్ పూర్తి చేస్తున్నాము.

"ఇక్కడ నువ్వు సంతకం చేయి, ఇక్కడ నీ భార్య చేత సంతకం చేయించి తీసుకురా. త్వరగా సబ్మిట్ చేసేయొచ్చు" చెప్పాన్నేను శేఖర్‌తో.

"ఆమెకు చదువు రాదుగా వేలిముద్ర వేయించి తీసుకొచ్చేస్తాను" అసంకల్పితంగా వచ్చేసిన మాటలకి టక్కున నాలుక కొరుక్కున్నాడు శేఖర్. అప్పటికే నేను మాటల్ని వినేశాను. క్షణకాలం ఆగాక నాకర్థమైంది అతడెందుకు నాలుక కొరుక్కుందీ.

"యూ!" అంటూ కుర్చీలో నుండి లేస్తున్న నా వైపు చూస్తూ "సారీ బాస్! కొత్తగా పెళ్ళయింది యింటికి పంపించెయ్యండి. నా భార్యని తీసుకొచ్చేస్తాను అని చెప్పలేను కదా!? అందుకే నా భార్య వ్రాసినట్టుగా, మీరు నన్ను ఇంటికి పంపించేలా ఒక లెటరు వ్రాసిపెట్టమని మా ఫ్రెండ్‌ను కోరాను. అతడో రచయిత లెండి.

కొంచెం ఓవర్‌గా వ్రాసినట్టున్నాడు. లీవ్ సంపాదించడాన్కి ఇంతకంటే ఏ మార్గం దొరకలేదు సారీ! బాస్!" కంగారుగా చెబ్తున్న శేఖర్‌ని చూసి నవ్వాగలేదు నాకు.

"ఆ లెటరు అతని భార్య వ్రాసింది కాదు" అన్న మాట నన్నెంత ప్రశాంతతకు' గురి చేసిందో శేఖర్‌కి తెలీదు.

మరోసారి మనసారా నవ్వుకున్నాను... హాయిగా...